


# మనం





## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 3 | ఆగస్టు | 2026 పేజీలు: 7


## రుద్రూర్‌లో ఘనంగా
# బోనాల పండుగ

రుద్రూర్ మండల కేంద్రంలో పోచమ్మ, మహాలక్ష్మి అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు బోనాలు ఎత్తుకుని గ్రామ వతందర్ వెంకటేశ్వర దేశాయ్ ఇంటి నుండి మహాలక్ష్మి దేవి ఆలయనికి బోనాలను డప్పువాయిద్యాలు డీజే చెప్పుల్ల మధ్య పోతురాజుల నృత్యాలతో ఘనంగా ఊరేగింపుగా అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.

2

# ప్రజావాణి..
## పేరే గొప్ప.. ఊరు దిబ్బ!




2

ప్రజావాణి.. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారం కనుగొనేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వేదిక. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఈ కార్యక్రమం ఉద్దేశం నీరుగారిపోతోంది. అర్జీలు స్వీకరించడమే తప్ప, వాటికి మోక్షం లభించడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. బాధితుల ఆవేదన బుట్టదాఖలవుతుండటంతో 'పేరుకే ప్రజావాణి' అన్న చందంగా పరిస్థితులు తయారయ్యాయి.

మూలనపడుతున్న బాధితుల అర్జీలు
క్షేత్రస్థాయిలో నామమాత్రంగానే మండల ప్రజావాణి
న్యాయం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు

## సిరికొండలో ఘనంగా
# పసక పండుగ

అటవీ ప్రాంతంలో ప్రకృతి ఒడిలో కుటుంబ సమేతంగా విందు.. తరతరాలుగా వస్తున్న ఆచారానికి నేటికీ కొనసాగింపు





నిజామాబాద్ రూరల్ ఆగస్టు 2 (మనం న్యూస్): గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పసక పండుగను సిరికొండలో ఆదివారం విడిసి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. పండుగలో భాగంగా గ్రామస్తులు పిల్లాపాపలతో కలిసి బొడ్డు మామిడి చెరువు నుంచి సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి ప్రకృతి ఒడిలో పసక పండుగ విందును ఆనందంగా ఆరగించారు.



3

# బోనాల ఉత్సవాలకు ప్రభుత్వ సహకారం

రాష్ట్రవ్యాప్తంగా బోనాల కోసం రూ.22 కోట్లు మంజూరు.

- ఆషాఢ బోనాల నిర్వహణకు ఆలయాలు, కమిటీలకు ప్రభుత్వ ఆర్థిక సాయం.
- సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చాటిచెప్పేలా ఉత్సవాలు నిర్వహించాలి: షబ్బీర్ అలీ.

2



# ప్రజావాణి.. పేరే గొప్ప.. ఊరు దిబ్బ!

**మూలనపడుతున్న బాధితుల అర్జీలు**
**క్షేత్రస్థాయిలో నామమాత్రంగానే మండల ప్రజావాణి**
**న్యాయం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు**




భిక్కనూర్, ఆగస్ట్ 02 ( మనం న్యూస్ ): ప్రజావాణి.. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారం కనుగొనేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వేదిక. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఈ కార్యక్రమం ఉద్దేశం నీరుగారిపోతోంది. అర్జీలు స్వీకరించడమే తప్ప, వాటికి మోక్షం లభించడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. బాధితుల ఆవేదన బుట్టదాఖలవుతుండటంతో 'పేరుకే ప్రజావాణి' అన్న చందంగా పరిస్థితులు తయారయ్యాయి.

**బుట్టదాఖలవుతున్న దరఖాస్తులు..**

ప్రతి సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయాలో నిర్వహించే ప్రజావాణికి ప్రజలు పోటెత్తుతున్నారు. తమ గోడును అధికారుల ముందు వెళ్లబోసుకుంటున్నారు. అయితే, కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇందులో సింహభాగం దరఖాస్తులు బుట్టదాఖలవుతున్నాయి. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులెవరూ వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. దీంతో ఫిర్యాదులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు.

**అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న బాధితులు**

ఒక్కో దరఖాస్తుపై న్యాయం జరిగే వరకు బాధితులు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. దాదాపు నాలుగు నుంచి ఐదు సార్లు ప్రజావాణికి వస్తున్నప్పటికీ తమకు సరైన న్యాయం జరగడం లేదని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయి, చివరికి తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిస్సహాయ స్థితిలో వెనుదిరుగుతున్నారు. కలెక్టరేట్ స్థాయిలోనే ఈ పరిస్థితి ఉంటే, ఇక మండల స్థాయి ప్రజావాణి పరిస్థితి మరింత దారుణంగా తయారైందని ప్రజలు వాపోతున్నారు.

**కలెక్టరేట్లలో ఒక తీరు.. మండలాల్లో మరో తీరు**

ప్రతి సోమవారం బాధితులు ఎంతో ఆశతో కలెక్టరేట్‌కు బస్సులు ఎక్కి మరీ వస్తున్నారు. అయితే మండల స్థాయి ప్రజావాణి అధికారుల ఉదాసీనత వల్ల పూర్తిగా నీరుగారిపోతోంది. మండల కేంద్రాల్లో ఫిర్యాదులు స్వీకరించే నాథుడే కరువయ్యారనే విమర్శలున్నాయి. స్థానిక అధికారులు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుండటంతో బాధితులు ప్రత్యామ్నాయ మార్గాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

**కేవలం స్వీకరణే కాదు.. ఫాలో-అప్ ముఖ్యం**

ప్రజావాణి సార్థకత చెందాలంటే కేవలం దరఖాస్తులు స్వీకరించడమే సరిపోదని, వాటిపై పూర్తి స్థాయి ₹ఫాలో-అప్ ఉండాలని ప్రజలు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ఇచ్చిన అర్జీకి పరిష్కారం లభించిందా లేదా? బాధితులకు న్యాయం జరిగిందా లేదా? అనే అంశాలపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలి.**

ఎప్పుడైతే దరఖాస్తుదారుడికి న్యాయం జరిగే వరకు అధికారులు బాధ్యత వహిస్తారో అప్పుడే ప్రజావాణి కార్యక్రమం నిజమైన విజయం సాధిస్తుంది. లేని పక్షంలో ఇది కేవలం మొక్కుబడి తంతుగానే మిగిలిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి, ప్రజావాణి అర్జీలకు సత్వర మోక్షం కల్పించాలని బాధితులు కోరుతున్నారు.



# రుద్రూర్‌లో ఘనంగా బోనాల పండుగ

రుద్రూర్, ఆగస్టు 2 (మనం న్యూస్): రుద్రూర్ మండల కేంద్రంలో పోచమ్మ, మహాలక్ష్మి అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు బోనాలు ఎత్తుకుని గ్రామ వతందర్ వెంకటేశ్వర దేశాయ్ ఇంటి నుండి మహాలక్ష్మి దేవి ఆలయనికి బోనాలను డప్పువాయిద్యాలు డీజే చెప్పుల్ల మధ్య పోతురాజుల నృత్యాలతో ఘనంగా ఊరేగింపుగా అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పచ్చగ ఉండాలని డాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వతందార్ వెంకటేశ్వర దేశాయ్, గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్రశేఖర్, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఏం సి చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్,బచ్చు రామ్ సెట్,బద్దం సంజీవ్ రెడ్డి,పత్తి రాము, లక్ష్మణ్,కాటికే రామ్ రాజ్,బొట్టే గజేందర్, డౌర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.





# బోనాల ఉత్సవాలకు ప్రభుత్వ సహకారం: షబ్బీర్ అలీ





**- రాష్ట్రవ్యాప్తంగా బోనాల కోసం రూ.22 కోట్లు మంజూరు.**
**- ఆషాఢ బోనాల నిర్వహణకు ఆలయాలు, కమిటీలకు ప్రభుత్వ ఆర్థిక సాయం.**
**- సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చాటిచెప్పేలా ఉత్సవాలు నిర్వహించాలి: షబ్బీర్ అలీ.**

కామారెడ్డి, ఆగస్టు 2 (మనం న్యూస్): ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను ప్రజలంతా సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆకాంక్షించారు. బోనాల పండుగ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఆలయాలకు, బోనాల నిర్వహణ కమిటీలకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆషాఢ మాస బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మలక్పేట నియోజకవర్గ పరిధిలోని ఆలయ కమిటీ సభ్యులకు చెక్కులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆషాఢ మాస బోనాల ఉత్సవాల నిర్వహణ నిమిత్తం మొత్తం రూ.22 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా మలక్పేట నియోజకవర్గ పరిధిలోని 106 ఆలయాలకు రూ.33 లక్షల విలువైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాలకు ప్రత్యేక స్థానం**

ఆలయాల కమిటీ సభ్యులకు షబ్బీర్ అలీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆచార వ్యవహారాలను పరిరక్షిస్తూ, వాటి విశిష్టతను భవిష్యత్ తరాలకు చాటిచెప్పేలా పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలంతా ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఉత్సవాల నిర్వహణకు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు.

# సిరికొండలో ఘనంగా పసక పండుగ





### అటవీ ప్రాంతంలో ప్రకృతి ఒడిలో కుటుంబ సమేతంగా విందు.. తరతరాలుగా వస్తున్న ఆచారానికి నేటికీ కొనసాగింపు



నిజామాబాద్ రూరల్ ఆగస్టు 2 (మనం న్యూస్): గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పసక పండుగను సిరికొండలో ఆదివారం విడిసి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. పండుగలో భాగంగా గ్రామస్తులు పిల్లాపాపలతో కలిసి బొడ్డు మామిడి చెరువు నుంచి సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి ప్రకృతి ఒడిలో పసక పండుగ విందును ఆనందంగా ఆరగించారు.

పూర్వీకుల కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం వర్షాకాలం ప్రారంభమైన అనంతరం పసక పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వర్షాకాలంలో క్రిమికీటకాలు పెరిగి పశువులు, మేకలు, గొర్రెలు, పిల్లలు, పెద్దలకు అనారోగ్యాలు కలగకుండా ఉండాలని పసక దేవతలను మొక్కి పూజలు నిర్వహించేవారని గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పచ్చని ఆకులపై విందు ఆరగించడం ఈ పండుగ ప్రత్యేకతగా చెబుతున్నారు.

### ప్రకృతి ఒడిలో పసక విందు

పసక పండుగ సందర్భంగా పూర్వకాలంలో గ్రామస్తులు అటవీ ప్రాంతానికి వెళ్లి అక్కడే వంటలు చేసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి సామూహికంగా విందు చేసుకునేవారు. మేక మాంసం, కోడి మాంసం, చేపలతో పాటు వివిధ రకాల పిండి వంటలు తయారు చేసి ఆకుల్లో వడ్డించుకుని తృప్తిగా భోజనం చేసేవారని పెద్దలు గుర్తుచేశారు. అప్పట్లో విందు అనంతరం మిగిలిన ఆహారాన్ని అక్కడే వదిలివచ్చే ఆచారం ఉండేదని తెలిపారు.

అయితే కాలానుగుణంగా ఆచారాల్లో కొంత మార్పు వచ్చినప్పటికీ పండుగను జరుపుకునే సంప్రదాయాన్ని మాత్రం గ్రామస్తులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఇంటి వద్దనే పిండి వంటలు, వివిధ రకాల ఆహార పదార్థాలు, మాంసాహార వంటకాలను సిద్ధం చేసుకుని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి ఆరగిస్తున్నారు.

### శ్రావణ మాసానికి ముందు.. ప్రత్యేకత

పసక పండుగకు మరో ప్రత్యేకత కూడా ఉందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. పసక పండుగ అనంతరం శ్రావణ మాసం ప్రారంభమవుతుందని, శ్రావణ మాసంలో చాలామంది మాంసాహారం, కల్లు తదితర వాటికి దూరంగా ఉండి ఆధ్యాత్మికంగా నెలను గడుపుతారని తెలిపారు. అందుకే శ్రావణ మాసానికి ముందు పసక పండుగను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని వివరించారు.

పసక పండుగ కేవలం విందు, వినోదానికే పరిమితం కాకుండా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని, గ్రామీణ జీవన విధానాన్ని, పెద్దలు అందించిన సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే వేడుకగా నిలుస్తోంది. చిన్నారులు, యువత, పెద్దలు కుటుంబ సమేతంగా అటవీ ప్రాంతానికి వెళ్లి ఒకే చోట కలసి భోజనం చేయడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

పచ్చని చెట్ల మధ్య కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులతో కలిసి విందు ఆరగిస్తూ, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. దీంతో సిరికొండలో పసక పండుగ సందడి కనిపించింది.







# సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణుల సందడి

### మోబీన్ ఖాన్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఘనంగా వేడుకలు.. విద్యార్థులకు పండ్లు, కేక్ పంపిణీ...





రెంజల్ ఆగస్టు 2 (మనం న్యూస్ ): రెంజల్ మండలంలో ప్రభుత్వ సలహాదారు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోబీన్ ఖాన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, సాటాపూర్, కందకుర్తి గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులకు పండ్లు, కేక్ అందజేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోబీన్ ఖాన్ మాట్లాడుతూ., ప్రభుత్వ సలహాదారు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు తమకు ఎంతో ప్రత్యేకమైనవని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. నిరంతర విద్యుత్ సరఫరా, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాల ద్వారా ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని తెలిపారు.

ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మరింత ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు నాగభూషన్ రెడ్డి, జావీదొద్దీన్, మాజీ మండల అధ్యక్షులు సాయరెడ్డి, దండిగుట్ట సర్పంచ్ ధనుంజయ్, కూనెపల్లి సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, మౌలాలి తాండ సర్పంచ్ అశోక్, కందకుర్తి సర్పంచ్ గియాజొద్దీన్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ వాగ్మారె మాధవ్, ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షులు కుద్దూస్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరారెడ్డి, కవిత, పద్మ, ఓబీసీ అధ్యక్షులు లచ్చావర్ నితిన్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎం.ఎల్. రాజు, కాంగ్రెస్ యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం గౌరవాధ్యక్షుడిగా గడ్డం చంద్రశేఖర్రెడ్డి

**- సంఘం అభ్యున్నతికి సహకారం కొనసాగించాలని కోరిన అధ్యక్షులు లక్ష్మారెడ్డి.**
**- సంఘం చేపట్టే కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటానన్న టీపీసీసీ గడ్డం చంద్రశేఖర్రెడ్డి.**

కామారెడ్డి, ఆగస్టు 2 (మనం న్యూస్): ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం గౌరవాధ్యక్షుడిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ., రెడ్డి సంఘం అభ్యున్నతికి ఇప్పటివరకు అందించిన సహకారాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని కోరారు. ఉపాధ్యక్షుడు నర్సారెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రశేఖర్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ., సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో ముందుండి పాల్గొంటానని, అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ, ప్రధాన కార్యదర్శి రామచంద్రరెడ్డి, ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్‌లోని త్రాగునీరు పైపులు తొలగించండి





బోధన్, ఆగస్టు 2 (మనం న్యూస్): బోధన్ పట్టణంలోనీ పదహారువ వార్డు హరిజనవాడ గుండ్ల గల్లీలో మున్సిపల్ డ్రైనేజ్ లో ఉన్న త్రాగునీటి పైపులు తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. పైపులు పగిలితే ప్రజలందరూ కలుషిత నీరు త్రాగారోగ్యం ప్రమాద భారిన పడే అవకాశం ఉందని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ నుండి త్రాగునీటి పైపులను తొలగించి మరో చోట సురక్షితమైన ప్రదేశంలో ఏర్పాటు చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.=

# సమాచార హక్కు చట్టంలో నీ కొన్ని కీలక సెక్షన్లు

**- మీర్జాపురం రామకృష్ణ, ఆర్ టి ఐ ఆక్టివిస్ట్.**



బోధన్, ఆగస్టు 2 (మనం న్యూస్): సెక్షన్ 2(ఎఫ్) సమాచారానికి నిర్వచనం సెక్షన్ 2(హెచ్) సహా చట్ట పరిధిలోకి వచ్చే అధికార యంత్రాంగం సెక్షన్ 2(ఐ)రికార్డు కు నిర్వచనం సెక్షన్ 2(జె)(ఐ) పనులను పత్రాలను తనిఖీ చేసే హక్కు సెక్షన్ 3 (పౌరులందరికీ సమాచార హక్కు )సెక్షన్4(1) ఎ రికార్డు నిర్వహణ సెక్షన్ 4(1)బి ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచాల్సిన 17 అంశాల సమాచారం సెక్షన్ (1)(సి)(డి)నిర్ణయాలకు కారణాలు చెప్పాల్సిందే సెక్షన్ 4(2)వీలైనంత ఎక్కువ సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించాలి. సెక్షన్ 4(4) స్థానిక అధికార భాషలో సమాచారం ఇవ్వాలి. సెక్షన్ 5(1) (2) ప్రజా సమాచార అధికారులు (పి ఐ వో) అప్పీలేట్ అథారిటీ ల నియామకం సెక్షన్ 5(3)దరఖాస్తుదారుల కు పి ఐ వో లు సహేతుక సాయం అందించాలి సెక్షన్ 5(4) (5) దరఖాస్తుదారుల కు సమాచారం ఇవ్వడానికి అవసరమైన సందర్భంలో ఏ ఇతర అధికారి సాయమైన పి ఐ వో తీసుకోవచ్చు అలా సాయం చేసే వారు కూడా ప్రజా సమాచార అధికారులే అవుతారు సెక్షన్ 6(1) ధరకాస్తు దాఖలు విధానం సెక్షన్ 6(2) సమాచారం ఎందుకో కరణం చెప్పనక్కర్లేదు సెక్షన్ (6)3 ధరకాస్తు బదిలీ సెక్షన్ 7(1) సమాచారం ఇవ్వడానికి గడువు సెక్షన్ 7(3) (ఎ) సమాచారం రుసుము వివరాలు సెక్షన్ 7(4) అంగ వైకల్యమున్న దరఖాస్తుదారులకు సాయం సెక్షన్ 7(6) గడువు లోగా సమాచారం ఇవ్వకుంటే పూర్తి ఉచితంగా ఇవ్వాలి సెక్షన్ 7(8) దరఖాస్తును తిరస్కరించడానికి కారణాలు సెక్షన్ 8(1) మినహాయింపులు సెక్షన్ 8(2) అడిగిన సమాచారం లో ప్రజా ప్రయోజనం ఉంటే మినహాయింపులు వర్తించవు సెక్షన్ 11 మూడో పక్షం సమాచారం అందజేత సెక్షన్ 12 15 కేంద్ర రాష్ట్ర సమాచార కమిషన్ల ఏర్పాటు సెక్షన్ 18(1) కమీషన్లకు పిర్యాదులు విధి విధానాలు సెక్షన్ 18 (3) పిర్యాదు విచారణ సందర్భంలో కమిషన్ల అధికారాలు సెక్షన్ 19 (1) మొదటి అప్పీల్ సెక్షన్ 19 (3) రెండో అప్పీల్ సెక్షన్ 19(8)(అ) పరిహారం మంజూరు సెక్షన్ 19(8)(ఎ)కమిషన్ల నిర్ణయాధికారాలు సెక్షన్ 20(1) అధికారులకు జరిమానాలు సెక్షన్ 20 (2) క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు సెక్షన్ 22 సమాచారం ఇచ్చేటప్పుడు సహా చట్టాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి సెక్షన్ 24 గూఢచార భద్రత సంస్థలకు మినహాయింపులు సెక్షన్ 25 (5) చట్టం మెరుగ్గా అమలయ్యేలా చూడటంలో కమిషన్ల పాత్ర సెక్షన్ 26 సహా చట్టం ప్రచారంలో ప్రభుత్వం కమిషన్ల బాధ్యతలు ఎవరికైనా చట్టం గురించి అంటే సమాచార హక్కు చట్టం

ధరకాస్తు విధానం అప్పీల్ లు ధరకాస్తు రుసుము వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హాస్పిటల్ లలో పోలీస్ స్టేషన్ లలో కోర్టు లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయల్లో రికార్డులు తనిఖీ దరఖాస్తుల గురించి సందేహాలు కోసం సంప్రదించాల్సిన చిరునామా మీర్జాపురం రామ కృష్ణ సీనియర్ ఆర్ టి ఐ ఆక్టివిస్ట్

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి: టీఎస్యూటీఎఫ్

**- ఆగస్టు 15లోగా బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి.**
**- పీఆర్సీ, పెండింగ్ డీఏలు వెంటనే అమలు చేయాలి.**
**- ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించకపోతే దశలవారీ పోరాటం: టీఎస్యూటీఎఫ్.**




కామారెడ్డి, ఆగస్టు 2 (మనం న్యూస్): ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యారంగానికి సంబంధించినవేనని, ఉపాధ్యాయులు సంతృప్తిగా పనిచేసే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పేర్కొంది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని ఆదివారం కామారెడ్డి పట్టణ కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానించింది. సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందన్నారు. హేతుబద్ధీకరణ జీఓ 25ను సవరించాలని, సర్వీసు నిబంధనల సమస్యలను పరిష్కరించాలని, డీఈఓ, డిప్యూటీ ఈఓ, ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15లోగా బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలన్నారు.



**ఆరు వాయిదాల డీఏ విడుదల చేయాలి₹**

పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అవుతున్నా అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఆరు వాయిదాల డీఏ విడుదల చేయడంతోపాటు పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని కోరారు. ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని అన్ని ఆసుపత్రుల్లో సమర్థంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ మాట్లాడుతూ., విద్యారంగానికి బడ్జెట్లో 7 శాతం లోపు కేటాయింపులు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. నూతన విద్యా విధానం అమలుతో దేశవ్యాప్తంగా పాఠశాలలు మూతపడుతున్నాయని, తెలంగాణలోనూ దీని ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, జీఓ 190ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు సీపీఎస్ రద్దు చేయాలని, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి₹**

ఉపాధ్యాయుల టెట్ నిర్వహణలో సబ్జెక్టుల వారీగా ప్రత్యేక టెట్ నిర్వహించాలని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు సర్వీస్ వెయిటేజీతో మార్కులు కలపాలని సూచించారు. 2009 విద్యాహక్కు చట్టం అమలుకు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఉపాధ్యాయులు, ఉద్యోగులను ఏకం చేసి దశలవారీ పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి, సీనియర్ నాయకులు, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు దూరంగా, చదువు, కెర్పీ దృష్టి పెట్టాలి: మోదీ

- 'సే నో టు డ్రగ్స్.. సే ఎస్ టు లైఫ్' నినాదంతో విద్యార్థుల ర్యాలీ.
- వివిధ కళాశాలల విద్యార్థులచే సామూహికంగా మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ.
- ముఖ్య అతిథిగా టీజీ ప్రొఫెసర్ అపర్ణ, ఆర్కే సీఈఓ డా. జైపాల్రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రశేఖర్.




కామారెడ్డి, ఆగస్టు 2 (మనం న్యూస్): కామారెడ్డి పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల వేదికగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్గా అనుసంధానమై ప్రసంగించారు. వర్చువల్ వేదికగా యువతను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ., నషా ముక్త్ భారత్ నిర్మాణానికి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ చదువు, కెర్పీ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కుటుంబంలోని పెద్దల అనుభవాలు, సూచనలను స్వీకరిస్తూ జీవితంలో ముందుకు సాగాలని, దుర్వ్యసనాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అనంతరం విద్యార్థులు 'సే నో టు డ్రగ్స్.. సే ఎస్ టు లైఫ్' నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ అపర్ణ ముఖ్య అతిథిగా, ఆర్కే విద్యాసంస్థల సీఈఓ డాక్టర్ జైపాల్రెడ్డి, ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రశేఖర్ అతిథులుగా పాల్గొన్నారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మై భారత్ వాలంటీర్లు, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.






## కూనెపల్లిలో ఘనంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా కార్యక్రమం...**

రెంజల్ ఆగస్టు 2 (మనం న్యూస్ ): రెంజల్ మండలంలోని కూనెపల్లి గ్రామంలో ప్రభుత్వ సలహాదారు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కూనెపల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్లు కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు, నాయకులు ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ., ప్రభుత్వ సలహాదారు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గారు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.

ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న సుదర్శన్ రెడ్డి మరింత ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వం, సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

కూనెపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రభుత్వ సలహాదారికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.


ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్, రొడ్డ లింగం, శివయ్య, కే. సాయిలు, ఆనంద్, సత్యన్నా, తెనుగు లింగం, గంగారాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## వాహనాల తనిఖీల్లో 6 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

ఆర్మూర్, ఆగస్టు 2 మనం న్యూస్: ఆర్మూర్, ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఆర్మూర్ పోలీసులు ఆదివారం సాయంత్రం పెర్కిట్ ఎక్స్ రోడ్ వద్ద ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురిని గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ (ḷ) కేసులు నమోదు చేసినట్లు ఆర్మూర్ టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుందని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



## ప్రభుత్వ సలహాదారుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్

ఆర్మూర్, ఆగస్టు 2 (మనం న్యూస్): సీనియర్ నాయకులు, ప్రభుత్వ సలహాదారు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, హైదరాబాద్లోని వారి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్ప శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలియజేసి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కలిసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్మూర్లో తైక్వాండో బెల్ట్ టెస్ట్ పోటీలు ఘనంగా నిర్వహణ

- విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం.

ఆర్మూర్, ఆగస్టు 2 (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన తైక్వాండో బెల్ట్ టెస్ట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సర్టిఫికెట్లను ప్రదానం చేసినట్లు గ్రాండ్



మాస్టర్ కరాటే భోజన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి తైక్వాండో జిల్లా అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., చిన్ననాటి నుంచే ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే కరాటే, తైక్వాండో వంటి మార్షల్ ఆరట్స్ నేర్పించి ధైర్యం, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఈ నెల 8, 9, 10 తేదీల్లో కరీంనగర్లో జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన బాలబాలికలను ఆయన ప్రశంసించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.తైక్వాండో జిల్లా అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్, జిల్లా జనరల్ సెక్రటరీ కరాటే భోజన్న మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, సూకల శేఖర్, కె.వి. రమణ, వినోద్, దినేష్, రజనీష్ కిరాడ్, బ్యాంకు నవీన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి విషయంలో కాంగ్రెస్ సేవలను విస్మరించొద్దు

**- కొత్తింటి ముత్యం రెడ్డి.**

**- ఎల్లంపల్లి-వరద కాలువ-ఎస్ఆర్ఎస్పీ అనుసంధానంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందుతోంది**



మెండోరా,ఆగస్టు 02 (మనం న్యూస్): మెండోరా మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి మాట్లాడుతూ., కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులే నేడు వేలాది మంది రైతులకు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ముందుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ., ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు, వరద కాలువ మరియు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల అనుసంధానం వల్ల ప్రస్తుతం వరద జలాలను ఎస్ఆర్ఎస్పీకి తరలించడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.

ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి సమృద్ధిగా నీరు చేరుతుండటంతో ఆయకట్టు రైతులకు సాగునీటి సమస్య తీరుతుందని, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండితే చెరువులను కూడా నింపే అవకాశం ఏర్పడి, భూగర్భ జలాలు పెరిగి రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.

వరద కాలువలో నిరంతరం నీటి ప్రవాహం ఉండటం వల్ల బోర్లు, బావుల్లో నీటి మట్టాలు పెరిగి వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వరద కాలువ ద్వారా నీటిని తరలించే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిందని, దాని ఫలితాలను నేడు రైతులు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారని ముత్యం రెడ్డి అన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.

---




# మూత పడిన చెరుకు ఫ్యాక్టరీని తెరిపించాలి

బోధన్, ఆగస్టు 2 (మనం న్యూస్): జిల్లాలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని రైతులు ప్రభుత్వాన్ని అడిగినప్పుడల్లా మీరు చెరుకు పెడతరాని ప్రభుత్వ పెద్దలు అంటున్నారని, ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తామంటే రైతులందరం చెరుకు పండించేందుకు సిద్ధంగా ఉన్నామని చెరుకు పండిస్తున్నాం, మీరు చక్కెర ఫ్యాక్టరీని ఎప్పుడు తెరిపిస్తారో చెప్పండని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య అన్నారు. ఆదివారం ఎడపల్లి మండలంలోని దూపల్లి గ్రామంలో అత్యధికంగా ఫ్యాక్టరీకి చెరుకు తోలిన దూపల్లి లక్ష్మారెడ్డి చెరుకు తోటలో చెరుకు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ., గత పాలకుల తప్పుడు విధానాలు ఆనాటి అవినీతి అధికారుల మూలంగా మంచి లాభాల బాటలో నడచిన సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని మూసివేశారని అన్నారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ చక్కెర ఫ్యాక్టరీ పరిధిలో నాలుగు శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని 110 గ్రామాల రైతులు చెరుకు పండించి ఫ్యాక్టరీకి పంపారని ఈ ప్రాంత రైతులకు చెరుకు పండించిన అనుభవం ఉందని ఆన్నారు. ప్రభుత్వం ఒక దిక్కు ఆరుతడి పంటల వైపు వెళ్ళమంటున్నందున చెరుకు పంట కూడా ఆరుతడి పంట అయినందున 70 గ్రామాలలో చెరుకు పండించేందుకు రైతులు ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇటీవల

ఎల్ నినో ప్రభావం వల్ల నిజామాబాద్ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షలో సమావేశంలు ఆరుతడి పంటలు వేయమని చెరుకు పంట చక్కెర ఫ్యాక్టరీ తెరిపించే విషయంలో కూడా పై సానుకూల అంశాల్ని ఆలోచిస్తుందని జిల్లా స్థాయి అధికారులు ప్రభుత్వ పెద్దలు అన్నారని పాపయ్య తెలియజేశారు. దీనితోపాటు రాష్ట్రప్రభుత్వం ఎల్ నీనో ఎదుర్కొనేందుకుగాను 803 కోట్ల రూపాయలు కేటాయించిందని పప్పు ధాన్యాలు, నూనె గింజలు, పంటలు ప్రోత్సహించాలని గ్రామస్థాయిలో ప్రణాళికలు వేసుకొని రైతులు అటువైపు మళ్ళించాలని అంటుందని అందుకు అధికారులు, క్షేత్రస్థాయిలొ రైతులతో మాట్లాడమంటుందని, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆన్నారు. దీనితో పాటు చక్కెర ఫ్యాక్టరీ తెరిపించేందుకుగాను 100 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఫ్యాక్టరీ తెరిపిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లయితే రైతులు ముందుకు వస్తారని ఆ వైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పాలకులు ఈ ప్రాంత రైతాంగానికి ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో అనేక వాగ్దానాలు ఇచ్చి రైతుల్ని మోసం చేశారని వారు గుర్తు చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ., ఎన్ సి ఎఫ్ సి చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించి దాన్ని బెల్లం కేంద్రంగా ప్రభుత్వమే నడపాలని వారన్నారు. ప్రభుత్వానికే సలహాదారునిగా ఉన్న బోధన్ శాసనసభ్యులు పి సుదర్శన్ రెడ్డి ఈ జిల్లా వాసియైనని, ప్రభుత్వాన్ని నడుపుతున్న అధికార పార్టీకి అధ్యక్షులుగా వున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కూడా ఈ జిల్లా వాసియైనని అలాంటి పెద్దలంతా ఎన్ సి ఎఫ్ సి సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపే విధంగా తగిన కృషి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో లక్ష్మారెడ్డి, సంతోష్, సిర్పూర్ గంగారెడ్డి,వేల్పూర్ భూమయ్య, కొట్టే గంగాధర్ టెక్మల్ లక్ష్మణ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రామ దేవతలకు ఘనంగా మొక్కులు

**సిరికొండలో ఆషాఢ మాస ప్రత్యేక పూజలు..**

**ప్రజలు, పశువులు సుభిక్షంగా ఉండాలని వేడుకోలు**



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని సిరికొండ మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ దేగం సాయన్న మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు, ఇతర అనారోగ్యాల నుంచి ప్రజలు, పశువులు రక్షణ పొందాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలాడాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నామన్నారు.

ఉదయం 6 గంటల నుంచే డప్పు వాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామ దేవతలకు కల్లును నైవేద్యంగా సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామంలో పంటలు బాగా పండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులం ప్రార్థించామని తెలిపారు.

గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలను కొనసాగిస్తూ ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాల నడుమ సాగిన పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ దేగం సాయన్న, వైస్ చైర్మన్ పారి పెల్లి శివ, క్యాషియర్ అంగూరి గణేష్ గౌడ్, కార్యదర్శి చిట్యాల రాజన్న, సలహాదారులు తాళ్ళ శ్రీనివాస్, గ్యామ దాసు, రైటర్ మేదరి నర్సింగరావు, సభ్యులు నవీన్, మీసాలప్రవీణ్, కమ్మరి రవి, చాకలి రాజన్న, గుండ్ల సతీష్, గంగారం, రాజు తదితరులు పాల్గొన్నారు.

---

# రావి ఆకుపై స్నేహితుల దినోత్సవం

బిచ్కుంద, ఆగస్టు 2 (మనం న్యూస్): బిచ్కుంద మండలం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో చిత్ర కళ ఉపాధ్యాయుడు బాస బాలకిషన్ ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా రావి ఆకు పై స్నేహ బంధాన్ని చిత్రించి ఫ్రెండ్ షిప్ అభిమానాని చాటారు. స్నేహితులు సంతోషంలో ఆనందాన్ని పంచుకుంటారని కష్టాల్లో ధైర్యం ఇస్తారని ఆకుపై వేసిన స్నేహితుల చిత్రమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరికి హ్యాపి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. దింతో బాలకిషన్ కళ రూపానికి హర్షం వ్యక్తం చేశారు.



# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యత: ఇలియాస్

- రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్.
- బస్వాపూర్లో ఘనంగా మహంకాళి బోనాలు, బొడ్రాయి ప్రతిష్ఠ.
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు.
- రాష్ట్ర ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థించిన ఇలియాస్.





బిక్నూర్, ఆగస్టు 2 (మనం న్యూస్ ): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్ అన్నారు. బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ మహంకాళి మాత బోనాల ఉత్సవాలు, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం, ఊర పండుగ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహంకాళి మాత ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు**

మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు ఇలియాస్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాలు, ఊర పండుగలు ప్రజల ఐక్యత, భక్తిభావాలను బలోపేతం చేస్తాయని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలు గ్రామాల్లో సోదరభావాన్ని పెంపొందించడంతోపాటు యువతకు మన సంస్కృతి, సంప్రదాయాల విలువలను తెలియజేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇలియాస్ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్, ఇంద్రకరణ్ రెడ్డి, ఐరేని సందీప్, భీమ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఐరేని నర్సయ్య, సుదర్శన్, అనంతరెడ్డి, ఆశ బోయిన శ్రీనివాస్, పాత రాజు, నౌసి లాల్ నాయక్, గంప ప్రసాద్, ప్రదీప్, స్వామి, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళలు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాలమ్మ బోనాలు

బీబీపేట్, ఆగస్టు 02 (మనం న్యూస్): బీబీపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున మహంకాళి అమ్మ పండగలో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలియజేశారు. డప్పు వాయిద్యాల మధ్య శివసత్తుల పూనకాలతో మహిళలు అమ్మవారికి, బోనాలు నైవేద్యాలు,ముక్కులు చెల్లించుకున్నారు. జోగినిలు రంగమెక్కి భవిష్య వాణి వినిపించారు.అంతకు ముందు పండగను పురస్కరించుకొని ఆలయాన్ని పువ్వులతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్, ఆగస్టు 2(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆదివారం హైదరాబాద్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డితో కలిసి సుదర్శన్ రెడ్డిని




శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి ,మాట్లాడుతూ,సుదర్శన్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చీమన్పల్లి సబ్స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**33 కేవీ లైన్లో ఏబీసీ ఫిట్టింగ్ పనులు.. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అంతరాయం**





నిజామాబాదు రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): సిరికొండ 132 కేవీ సబ్స్టేషన్ నుంచి చీమన్పల్లి సబ్స్టేషన్కు వెళ్లే 33 కేవీ విద్యుత్ లైన్లో ఏబీస్విచ్ ఫిట్టింగ్ పనులు చేపడుతున్నట్లు సిరికొండ ఇన్చార్జి ఏఈ గంగాధర్ తెలిపారు. ఈ పనుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చీమన్పల్లి సబ్స్టేషన్కు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని ఆయన పేర్కొన్నారు.

చీమన్పల్లి సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ గంగాధర్ కోరారు.

విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడంతో పాటు లైన్లో అంతరాయాలను తగ్గించేందుకు చేపడుతున్న ఈ పనులను సిబ్బంది సమన్వయంతో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ఈ పనుల్లో లైన్ ఇన్స్పెక్టర్ బాలచందర్, లైన్మెన్లు సుభాష్, జగన్తో పాటు ఇతర లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు పాల్గొంటున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

